# అభ్యర్థులకు సూచనలు

1. విశ్వవిద్యాలయం అభ్యర్థుల విద్యార్హతలు, ఇతర ధ్రువపత్రాలను కేవలం కౌన్సిలింగ్ లేదా ప్రవేశ సమయంలో మాత్రమే పరిశీలిస్తుంది. కాబట్టి అభ్యర్థులే ఆయా ప్రోగ్రాంలకు కావలసిన అర్హతలను ఇతర నిబంధనలను క్షుణ్ణంగా చదివి దరఖాస్తు చేసుకొవాలి.
2. ఒక ప్రోగ్రాంకు/ సబ్జెక్టుకు చెల్లించిన ఫీజు మరొక ప్రోగ్రాంకు ఎట్టి పరిస్థితులలో బదిలీ చేయడం జరగదు.
3. పరీక్ష రాయడానికి, ఇంటర్వ్యూలకు హాజరయ్యే అభ్యర్థులకు విశ్వవిద్యాలయం ఎటువంటి ఖర్చులు చెల్లించదు.
4. దరఖాస్తుల సంఖ్య, మరే ఇతర కారణాల వలన ఏ ప్రోగ్రాంనైనా రద్దు చేసే అధికారం విశ్వవిద్యాలయానికి ఉంటుంది.
5. ఒకసారి చెల్లించిన ఫీజు ఎట్టి పరిస్థితులలో వాపసు చేయడం జరగదు.
6. ప్రవేశ పరీక్ష, ఇంటర్వ్యూలు ఆయా ప్రోగ్రాంలు నిర్వహిస్తున్న ఆయా పీఠాలలో నిర్వహించడం జరుగుతుంది.
7. పరీక్ష హాల్ లోనికి సెల్ ఫోన్లు అనుమతించడం జరగదు. వాటిని భద్రపరచడానికి విశ్వవిద్యాలయం ఎటువంటి ఏర్పాట్లు చేయదు. అభ్యర్థులు వారి సామాన్లు, సెల్ ఫోన్లు భద్రపరచుకునే ఏర్పాటు వారే చేసుకోవాలి.
8. అభ్యర్థులు ఒకే దరఖాస్తులో ఒకటికి మించి ప్రోగ్రాంలు నమోదు చేసుకోకూడదు. ఒక్కొక్క ప్రోగ్రాంకు విడివిడిగా దరఖాస్తు చేసుకోవాలి.
9. ఒకే (మొదటి) పోస్ట్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రాంకు మాత్రమే ప్రభుత్వం ఫీజును రియంబర్స్ చేస్తుంది. ఇప్పటికే ఒక పి.జి. ప్రోగ్రాం చేసి, ఫీజు రాయితి పొందిన అభ్యర్థులు ఫీజు మొత్తం చెల్లించాలి. అంతేకాక ప్రభుత్వ నిబంధనల మేరకు ఫీజు రాయితీలు, ఉపకార వేతనాలకు గరిష్ట వయస్సు ఉంటుందన్న విషయం అభ్యర్థులు గమనించాలి.
10. ప్రవేశ పరీక్ష కేంద్రం ఆయా కోర్సులు అందిస్తున్న పీఠం /కేంద్రంలోనే పరీక్షలు నిర్వహించడం జరుగుతుంది. పరీక్ష కేంద్రం మార్పుకు అవకాశం లేదు.
11. అభ్యర్థులు ఏకకాలంలో రెండు ప్రోగ్రాంలు చదవడం విశ్వవిద్యాలయం నిబంధనలకు విరుద్ధం. అభ్యర్థులు రెండు ప్రోగ్రాంలలో చదువుతున్నట్లు విశ్వవిద్యాలయం దృష్టికి వచ్చినట్లయితే అభ్యర్థి ప్రవేశం రద్దు చేయడం జరుగుతుంది.
12. ప్రవేశ పరీక్ష రాసి ఉత్తీర్ణులై, ర్యాంకు సాధించినంత మాత్రాన అభ్యర్థికి ఆయా ప్రోగ్రాంలో ప్రవేశానికి హక్కు ఉండదు. విశ్వవిద్యాలయ నిబంధనలన్నింటిని పాటించిన అభ్యర్థికి మాత్రమే ప్రవేశం కల్పించడం జరుగుతుంది.

13.కౌన్సెలింగ్ సమయంలో అభ్యర్థులు బదిలీ ధ్రువపత్రం (టి.సి), మార్కుల మెమో, ఎస్.ఎస్.సి సర్టిఫికెట్, కుల ధ్రువీకరణపత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రం విధిగా సమర్పించాలి. అభ్యర్థి అప్పటికే ఏదైనా కోర్సులో చేరినట్లైతే దానికి సంబంధించిన ధ్రువపత్రం సమర్పించవచ్చు. అయితే, తెలుగు విశ్వవిద్యాలయంలో ప్రవేశం పొందిన వారం రోజులలోగా టి.సి. సమర్పించవలసి ఉంటుంది. లేనట్లైతే, అభ్యర్థి ప్రవేశం రద్దౌతుంది. ఇందుకు సంబంధించి అభ్యర్థి విశ్వవిద్యాలయానికి హామీ పత్రం సమర్పించాలి.

14.ప్రవేశ సమయంలో ఏదైనా బి.సి. కేటగిరికి సంబంధించిన అభ్యర్థులు లేనట్లైతే ఆ సీటు అదే కేటగిరిలో తర్వాతి గ్రూపుకు బదిలీ చేయడం జరుగుతుంది. బి.సి. కేటగిరి మొత్తంలో అర్హులైన అభ్యర్థులు లేనట్లైతే ఆ సీటు సాధారణ కేటగిరిగా పరిగణించడం జరుగుతుంది.

15.ఎస్.సి. కేటగిరిలో అర్హత గల అభ్యర్థులు లేనట్లైతే ఆ సీటు ఎస్.టి. కేటగిరి అభ్యర్థులకు కేటాయించడం జరుగుతుంది. అదేవిధంగా ఎస్.టి. అభ్యర్థులు లేనట్లైతే ఆ సీటు ఎస్.సి. అభ్యర్థులకు కేటాయించడం జరుగుతుంది. ఎస్.సి. / ఎస్.టి. అభ్యర్థులు లేనట్లైతే ఆ సీటు సాధారణ కేటగిరిగా పరిగణిస్తారు.

16. విశ్వవిద్యాలయంలో అన్ని ప్రోగ్రాంలకు బోధనా భాష తెలుగు.

17.ఎన్.సి.సి., ఎన్.ఎస్.ఎస్., క్రీడలు, వికలాంగులు, మాజీ సైనికులు, సైనికుల పిల్లల కేటగిరిలో సీటు పొందగోరేవారు ధ్రువపత్రాల నకలు విశ్వవిద్యాలయంలో సమర్పించాలి. క్రీడలకు సంబంధించిన ధ్రువపత్రాలు జిల్లా క్రీడా సెక్రెటరీతో ధ్రువీకరించి సమర్పించాలి.

18.రిజర్వేషన్లు: ఎస్.సి., ఎస్.టి., బి.సి., వికలాంగులకు ఈ కింద తెలిపిన ప్రకారం సీట్లు కేటాయించడమవుతుంది.

ఎస్.సి. – 15 శాతం

ఎస్.టి. - 6 శాతం

బి.సి. - 29 శాతం (గ్రూప్-ఎ-7 శాతం, గ్రూప్-బి-10 శాతం, గ్రూప్-సి-1 శాతం, గ్రూప్- డి-7 శాతం)

బి.సి. గ్రూప్ – ఇ (ముస్లింలు) – 4 శాతం (కోర్టు ఉత్తర్వులకు లోబడి)

వికలాంగులకు – 3 శాతం

19. మహిళా అభ్యర్థులకు రిజర్వేషన్లు: ప్రతి పోస్టు గ్రాడ్యుయేటు కోర్సులో అందుబాటులో ఉన్న సీట్లలో కనీసం 33.33% సీట్లు మహిళా అభ్యర్థులకు ప్రతి కేటగిరీ ఓపెన్, ఎస్.సి, ఎస్.టి, బిసిల్లో ఎ.బి.సి.డి., నుంచి కేటాయించడం జరుగుతుంది. అయితే ఈ నియమం వర్తించని సందర్భాలు: 1) ప్రతి కేటగిరీ నుంచి మహిళా అభ్యర్థులు 33.33% మెరిట్ లో ఎంపికైతే లేదా అంతకన్న ఎక్కువగా ఎంపికైనపుడు, 2) వివిధ ప్రత్యేక కేటగిరీలకు చెందిన సీట్లకు. ఈ కేటగిరీల్లో తగిన మహిళా అభ్యర్థులు లభించని పక్షంలో, ఈ సీట్లను అదే కేటగిరీకి చెందిన పురుష అభ్యర్థులతో భర్తీ చేస్తారు.

20. తమ ర్యాంకు / పేరు ప్రకటించినపుడు ఏ అభ్యర్థి అతడు / ఆమె కేటాయింపు అధికారి (డైరెక్టర్, ప్రవేశాల డైరెక్టరేట్) ముందు హాజరుకాని పక్షంలో అతడు /ఆమె ఆసెషన్ చివరలో సీట్ల ఖాళీలను బట్టి కేటాయింపు చేస్తారు. కేటాయింపు అధికారి వారు ఆలస్యంగా వచ్చినందుకు ఇచ్చే ఎటువంటి సంజాయిషీని పరిగణించరు.

21. మొదటి కౌన్సిలింగ్ లో సీటు వచ్చి ప్రవేశం పొందని అభ్యర్థులు రెండవ కౌన్సిలింగ్ కు హాజరుకావడానికి అర్హులు. పి.జి. కోర్సులలో చేరడానికి వయో పరిమితి లేదు. అయితే ఒసిల్లో 30 ఏళ్లు దాటినవారు, బిసి, ఎస్.సి. ఎస్.టిలల్లో 34 ఏళ్ళు దాటిన వారు ఎటువంటి ఫీజు రీఇంబర్స్ మెంటును అడగడానికి /దరఖాస్తు చేసుకొవడానికి అనర్హులు. (మెమో నం.10537/SWEDN/2/2011, తేది: 01.11.2011)

22. ప్రవేశ పరీక్షలో వచ్చిన మార్కులను బట్టి మెరిట్ జాబితాను తయారు చేయడం జరుగుతుంది. ఒకవేళ ఇద్దరు అభ్యర్థులకు ప్రవేశ పరీక్షలో సమాన మార్కులు వచ్చినట్లయితే అర్హత పరీక్షలో పొందిన మార్కుల శాతాన్ని పరిగణనలోకి తీసుకుంటారు. ఒకవేళ అప్పటికి మార్కులు సమానంగా ఉన్న పక్షంలో జన్మతేదీ ఆధారంగా చేసుకొని ముందు పుట్టిన వారికి అనుకూలంగా నిర్ణయించడం జరుగుతుంది.

23. ప్రవేశ పరీక్షలో వచ్చిన మార్కుల ఆధారంగా ప్రవేశాలు జరుగుతాయి. అన్ని కోర్సుల్లో ప్రవేశానికి కనీసం 36 శాతం మార్కులు పొందిన అభ్యర్థులు అర్హులు. ప్రదర్శన కళల్లో సిద్ధాంతం, ప్రాయోగికం పరీక్షల్లో విడివిడిగా కనీస నిర్ణీత అర్హత మార్కులు (18 +18) సంపాదించిన వారే ప్రవేశానికి అర్హులవుతారు. ఎస్.సి., ఎస్.టి. అభ్యర్థులకు నిబంధనల మేరకు కనీస మార్కుల విషయంలో మినహాయింపు ఉంటుంది.

24. విశ్వవిద్యాలయ నిబంధనల ప్రకారం 75 శాతం హాజరు కల్గిన విద్యార్థులు మాత్రమే పరీక్షలు రాయడానికి మరియు హాస్టల్ లో ఉండడానికి అర్హులు.

పై పేర్కొన్న హాజరు శాతం కొనసాగించని విద్యార్థుల అడ్మిషన్ రద్దు చేసే హక్కు విశ్వవిద్యాలయానికి కలిగి ఉంటుంది.

విద్యార్థులకు బయోమెట్రిక్ విధానంలో అటెండెన్స్ ప్రవేశ పెట్టడం జరుగుతుంది.

25.విశ్వవిద్యాలయంలోని విద్యార్థుల వసతి గృహాలలో ఖాళీలను దృష్టిలో ఉంచుకొని విద్యార్థులకు హాస్టల్ సౌకర్యం కలిగించడం జరుగుతుంది.